క్లుప్తంగా

పెన్షనర్ల సమస్యను పరిష్కరించాలి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ యరగర్ల హన్మంతరావును శుక్రవారం ఉమ్మడి జిల్లా విశ్రాంత మార్కెట్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు పెన్షన్ల సమస్యను వివరించారు. కొంత కాలంగా తమ పెన్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిశీలించిన చైర్మన్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కనపర్తి బాబు, జిల్లా వెంకటేశ్వర్లు, ఆమంచి కోటయ్య, చిన్న హుస్సేన్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం: మండలంలోని పంగిడి విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మంచుకొండ ఏఈ పి.సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని పంగిడి, కొత్రతండా, ఎన్వీ బంజర్, రజబ్‌ఆలీనగర్, కేవీ బంజర, మూలగూడెం, మంగ్యాతండా, తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కూసుమంచి: పోచారం, నర్సింహులగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు పనుల నిమిత్తం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

నేలకొండపల్లి: మండలంలోని బుద్దారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు ఉన్నందున శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ కె.రామారావు తెలిపారు. బుద్దారం, కొంగర పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని రాపర్తినగర్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8:30 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాపర్తినగర్, ఎంవీ నగర్, గాయత్రి నగర్, టీఎన్జీవోస్ కాలనీ, బీసీ కాలనీ, వివేకానంద నగర్‌లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 11 కేవీ సహకారనగర్ ఫీడర్ పరిధిలో పనుల కారణంగా శనివారం ఉదయం 8:30 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏఈ తెలిపారు. సహకారనగర్, వీడీవోస్ కాలనీ, గట్టయ్యసెంటర్, మున్సిపల్ ఆఫీస్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

పాఠశాలలో స్పోర్ట్స్‌మీట్

ఖమ్మంసహకారనగర్: నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్‌ను డీవైఎస్‌ఓ తుంబూరు సునీల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ సుకన్య తదితరులు ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం
వినోద	తండేల్
సాయిరాం	డాకు మహారాజ్
ఆదిత్య	గేమ్ చేంజర్
శ్రీనివాస	డాకు మహారాజ్
సినీ గెలాక్సీ	ఏజెంట్ గై 001

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	34		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	38	చుక్కకూర	3
బీర	48		20
దొండ	30	తోటకూర	3
పొట్లకాయ	28		20
చిక్కుడు	38	గోంగూర	4
గోరుచిక్కుడు	54		20
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	46		40
క్యారెట్	26	పుదీన	1
బీట్‌రూట్	28		25
క్యాప్సికం	58	-ఖమ్మం వ్యవసాయం	

స్థానిక పోరుకు సమాయత్తం

పాలేరులో 68 ఎంపీటీసీలు, నాలుగు జెడ్పీటీసీలకు పోరు

- కార్యాచరణ రూపొందిస్తున్న అధికారులు
- రిజర్వేషన్ల కోసం ఆశావాహుల ఎదురుచూపులు



కొత్తకొత్తూరులో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. రెండు నెలలుగా పంచాయతీ అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేయటం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ పనిలో నిమగ్నమయ్యారు. మరో వైపు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించారు. ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు ఆమోదం తెలిపితే రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలను నిర్వహించేందుకు యంత్రాంగం కార్యాచరణ రూపొందించారు.

రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు..

గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. పోటీ చేసే ఆశావాహులు రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తే తానే అభ్యర్థి నంటూ గ్రామాలలో చెప్పుకుని ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఎంపీటీసీ స్థానాలకు అధికార పార్టీ నుంచి అభ్యర్థులు ఎక్కువగా పోటీ ఉంది. పలు పార్టీలకు అభ్యర్థుల వేట ప్రారంభమైంది. మరి కొంత మంది పొత్తుల కోసం ఆరాటపడుతున్నారు. మొత్తం మీద రిజర్వేషన్ల కోసం అనేక మంది ఎదురుచూస్తున్నారు.

మొదలైన కసరత్తు..

జెడ్పీటీసీ, ఎంపీటీసీల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మండలాల స్థాయి అధికారులను ఎన్నికల విధులకు డ్యూటీలను వేశారు. పాలేరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 68 ఎంపీటీసీలు, నాలుగు జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఖమ్మం రూరల్ మండలంలో ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీ చేయటంతో 10 పంచాయతీలుగా విభజించి 14 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నేలకొండపల్లిలో 18, కూసుమంచిలో 18, తిరుమలాయపాలెంలో 18 స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటర్ల జాబితాల తయారు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని గుర్తించి వివరాలు సేకరించారు. ఎన్నికల నిర్వహణపై ఆయా మండలాలలో అఖిల పక్షం నాయకులు సమావేశాలు నిర్వహించారు. మండల కేంద్రాల్లో స్ట్రాంగ్ రూమ్‌లను కూడా ఎంపిక చేసి సిద్ధంగా ఉంచారు.



సమావేశంలో నాయకులు, అధికారులు (ఫైల్)

సిద్ధంగా ఉన్నాం....



ఎప్పుడు ఎన్నికల నగారా మోగినా సిద్ధంగా ఉన్నాం. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకు సాగుతాం. సిబ్బంది నియామకం, పోలింగ్ కేంద్రాల పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ ఎంపిక ఇతరత్రా పనులు పూర్తి చేశాం. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సర్వం సిద్ధంగా ఉన్నాం.

– యం.యర్రయ్య, ఎంపీడీఓ, నేలకొండపల్లి

మహాసభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 21న రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం జిల్లా అధ్యక్షుడు కె.పుల్లారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీలు ఒక్కరోజు ఎగుమతులు దిగుమతులు నిలిపితే ఎక్కడ పని అక్కడ ఆగిపోతుందని, కానీ పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన కల్పించక పోవడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే. పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే .శ్రీనివాస్, బొమ్మ కంటి రమేష్, శోభన్, లచ్చయ్య, శ్రీను, నాగేశ్వరరావు, సత్యం సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ ప్రతినిధి బృందం ఆర్డీఓను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలో దాన్వాయిగూడెం పార్క్, వాటర్‌ఫిల్టర్, రమణ గుట్ట తదితర ప్రాంతాల్లో భూములు కబ్జాకు గురవుతున్నాయని పత్రికల్లో ఫొటోలతో వస్తున్నాయని, అయినప్పటికీ ఎందుకు చర్య తీసుకోట్లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు తక్షణమే రక్షించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేఖర్, నాయకులు జ్వాలా నర్సింహారావు, చానా, మజీద్, ఖాసీం పాషా, ఎండీ రెహమాన్, దుర్గానాథ్, అతిక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గౌడ కులస్తులు పోటీ చేసి విజయం సాధించాలని గౌడ సంఘం జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్నగౌడ్, జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని వెంకన్న ఇంటి వద్ద సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు గౌడుల అభ్యున్నతికి కృషి చేయాలని, అందరికీ సభ్యత్వాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తులుపునూరి దానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకట్, జిల్లా అధికార ప్రతినిధి పంది శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాసరావు, చింతకాని, రఘునాథపాలెం, కారేపల్లి, తిరుమలాయపాలెం మండలాల అధ్యక్షులు బండి ఉపేందర్, గుణగంటి రామారావు, పొలగాని శ్రీనివాస్, మొక్క రవీందర్, నాయకులు పొట్లపల్లి రాజా, కిరణ్, పోతగాని కృష్ణారావు, నగర అధ్యక్షులు కందాల వీరేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి బంగారు పతకం



అయేషాను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మంరూరల్: మండలంలోని పాస్నేకల్‌లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని షేక్.అయేషాబేగంకు బంగారు పతకం దక్కింది. ఈ విద్యాసంవత్సరానికి గాను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా అయేషాబేగంకు పతకం వచ్చింది. ఈ మేరకు అయేషాను కళాశాల చైర్మన్ ఎం.శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఈడీ డాక్టర్ సాయిగీతిక, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, డీన్ డాక్టర్ సుదర్శన్, హెచ్‌ఓడీ సిహెచ్. కృష్ణప్రసాద్, వైశాలి తదితరులు అభినందించారు.

పరామర్శ..



పరామర్శిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: మండలంలో పర్యటించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ శుక్రవారం పలువురిని పరామర్శించారు. ఆచార్లగూడెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకులు చిట్టా సైదిరెడ్డిని, బైరవునిపల్లిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన స్వర్ణలత కుటుంబాన్ని పరామర్శించారు. బుద్దారంలో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. టీపీసీసీ సభ్యులు వడ్డె నారాయణరావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, మాగం సైదులు, కడియాల నరేష్ ఉన్నారు.

పాలాభిషేకం

నేలకొండపల్లి: కులగణన, ఎస్సీ రిజర్వేషన్‌పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంను స్వాగతిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలో శుక్రవారం సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంజిని, మండల అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

తిరుమలాయపాలెం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఏపీడీ నూరుద్దిన్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలో శుక్రవారం స్త్రీ టీ క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ.రామకృష్ణ మండల ఏపీఓ నరసింహారావు, ఏపీఎం వెంకటేశ్వర్లు, రేణుక, సీసీలు నాగేశ్వరరావు, అనిత, దేవ సుందరం, రవి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి మహిళలకు ఆదర్శం



ఖమ్మం మామిళ్లగూడెం: మాట్లాడుతున్న విజేత



తిరుమలాయపాలెంలో..

ఖమ్మం మామిళ్లగూడెం: మాత రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శమని మహిళ ప్రాంగణపు అధికారి వేల్పుల విజేత అన్నారు. శుక్రవారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయ ఆవరణలో రమాబాయి జయంతి కార్యక్రమంలో ఆమెతోపాటు ఇతర వీరనారీమణుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ పొల్లూరు నాగయ్య, తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తికృష్ణ, సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి, లీగల్ అడ్వైజర్ షేక్ నజీమా, జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి, కార్యదర్శి స్పందన, సహాయ కార్యదర్శి కృష్ణవేణి, విజయ, ఝాన్సీ, నాగమణి, నాగేంద్ర, సంధ్య, సుభద్ర, భవాని, కవిత, సుశీల, లక్ష్మి, లలిత, రవీంద్ర నాయక్, అఖిల్, రామ్మూర్తి, నాగేశ్వరరావు, సంజీవరావు, జగదీష్, ఫక్రుద్దీన్, వెంకట్ ఉన్నారు.

తిరుమలాయపాలెం: రమాబాయి జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, నాయకులు పోలేపొంగు వెంకటేశ్వర్లు, కొమ్ము పూలే, పోలేపొంగు రాంగోపాల్, శరత్, కర్ల పుల్లయ్య, గుగ్గిళ్ల అశోక్ పాల్గొన్నారు.

భారతీయులకు సంకెళ్లు వేస్తే మౌనంగా ఉంటారా?



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



మాస్క్‌లతో నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: భారతీయ యువకులకు సంకెళ్లు వేసి అమెరికానుంచి స్వదేశానికి పంపించినా ప్రధాని మోడీ మౌనంగా ఉండడం గర్హనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం ట్రంప్‌తోపాటు ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను ఖమ్మం ఎన్టెస్పీ సెంటర్‌లో దహనం చేయగా నాగేశ్వరరావు మాట్లాడారు. అమెరికాలోకి కొందరు చట్టవిరుద్ధంగా ప్రవేశించారని సంకెళ్లు వేసి భారత్‌కు పంపిన ట్రంప్ తీరును అందరూ ఖండించాలన్నారు. ఈ విషయమై ప్రధాని నోరు మెదపకపోవడం సరికాదని పేర్కొన్నారు. సీపీఎం నాయకులు వై.విక్రం, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వేంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, ఎం.సుబ్బారావు కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు, ఎన్‌ఆర్‌ఐ పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు ఝెనిగండ్ల శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, జె.నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే, భారతీయుల పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఖమ్మంలోని కేయూ పీజీ కళాశాల వద్ద నిరసన తెలిపారు. చేతులకు సంకెళ్లు వేసుకోవడంతో పాటు ట్రంప్ మాస్కులు ధరించి ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌తో పాటు నాయకులు సాదిక్, నసీర్, రఫీ, అనూష, అఖిల, సంధ్య, స్పందన, సింధు పాల్గొన్నారు.

ఇది ట్రంప్ దురహంకారం..

ఖమ్మంమయూరిసెంటర్: అమెరికాలో రెండోసారి అధికారంలోకి వచ్చిన డోనాల్డ్ ట్రంప్ అరాచక, ఫాసిస్టు విధానాలను అవలంబిస్తున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటనలో విమర్శించారు. అక్రమ వలసను అరికడతామని చెబుతున్న ఆయన వలస జీవులతోనే ఆ దేశంలో ఎదిగిందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. కాగా, పలువురు భారతీయుల కాళ్లు, చేతులకు బేడీలు వేసి పంపించడం గర్హనీయమని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం దేశానికే అవమానంగా భావిస్తున్నామని తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ



వివరాలు సేకరిస్తున్న డీఈఈ ఓం ప్రకాష్

నేలకొండపల్లి: రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు రక్షిత మంచినీటి విభాగం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నట్లు మిషన భగీరథ డీఈఈ ఓం ప్రకాష్ అన్నారు. మండలంలోని నాచేపల్లితో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం తాగునీటి సరఫరాను పరిశీలించారు. చేతి పంపులు, త్రీఫేజ్ మోటార్లు, బోరు బావుల వివరాలు తెలుసుకున్నారు. భగీరథ నీరు చేరని చోట ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. నీటి లభ్యత, పైపులైన్ల లీకేజీ మరమ్మతుల తదితర వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బచ్చోడును మండలకేంద్రంగా చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తిరుమలాయపాలెం: బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం మాజీ ఎంపీటీసీలు పాప్యానాయక్, రజిత ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. బచ్చోడును మండల కేంద్రం చేయ్యడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, 25 పంచాయతీలకు సెంటర్‌గా ఉంటుందని అందుకోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతీసుకుని మండలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల యాదగిరి, వేములపల్లి మల్లికార్జున్, తాటికొండ అనంతచారి, తిమ్మిడి హనుమంతరావు, అంగిరేకుల నరసయ్య, గొర్రెపాటి రమేష్, ఆమంచి దయాకర్, శ్రీకాంత్, గుజ్జ నరసయ్య, గొర్రెపాటి వీరస్వామి, తాటికొండ ధర్మాచారిపాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లపై రేపు సమీక్ష

కూసుమంచి: మహా శివరాత్రిని పురస్కరించుకుని కూసుమంచిలోని శివాలయంలో ఏర్పాట్లపై సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈఓ కాముని శ్రీకాంత్ తెలిపారు. భక్తులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి



సమ్మె కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్ర జేఏసీ నిర్ణయాన్ని అమలు చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, జేఏసీ రాష్ట్ర నాయకులు జీఎస్.నారాయణ అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా శుక్రవారం ఖమ్మం డిపో ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించి సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. డిపో కార్యదర్శి, జేఏసీ డిపో చైర్మన్ బేతంపూడి బుచ్చిబాబు, అనిత, హరినాథ్ బాబు, దామాల లాజర్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన

కూసుమంచి: మండలంలోని తురకగూడెం గ్రామంలో చేపట్టిన డిజిటల్ పంటల నమోదు కార్యాక్రమాన్ని శుక్రవారం ఏడీఏ సరిత, ఏఓ వాణి పరిశీలించారు. ఏఈఓలు పంటల నమోదును పకడ్బందీగా చేపట్టాలని, నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పొప్పులు లేకుండా వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం పామాయిల్ సాగుపై అవగాహన కల్పించి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏఈఓ ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

నియామకం..

కూసుమంచి: అఖిల భారత యాదవ మహాసభ యూత్ విభాగం మండల అధ్యక్షుడిగా కూసుమంచికి చెందిన చెన్ను వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య ఉత్తర్వులు అందజేశారు.



శ్రీనివాసరావుకు నియామక పత్రం అందజేత

నేలకొండపల్లి: అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా మండలంలోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నేలకొండపల్లి కి చెందిన మన్నె కృష్ణారావు యాదవ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

వీడ్కోలు సమావేశం

కామేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్ ఆధ్వర్యాన ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్‌బాబు, రేవతి, లక్ష్మీ, శ్రీనివాసరావు, అక్బర్‌పాషా, రషీద్, భాస్కర్, గౌస్య బేగం, పాషా, వెంకటరత్నం, శివ పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు



అవగాహన కల్పిస్తున్న ఉమామహేశ్వరరెడ్డి

రఘునాథపాలెం: రైతులు రబీ సాగులో సమగ్ర పోషక, సస్యరక్షణ చర్యలు చేపడితే అత్యధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ ఉమామహేశ్వరరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని కేవీ బంజర్‌లో వరి పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మండలంలో సుమారుగా వరి 1,500 ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నాటు పెట్టి 20 నుంచి 30 రోజుల దశలో ఉందని, ఈ దశలో చర్యలు చేపడితే దిగుబడులు సాధించవచ్చన్నారు. రసాయనిక ఎరువులను పొలంలో బురద పదునులో వేసుకొని రెండు రోజుల తర్వాత తడి ఇవ్వాలన్నారు. ఆకుచుట్టు పురుగు, కాండం తొలుచు పురుగు ఉధృతి గమనించడం జరిగిందని 500 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును పదిరోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ పురుగును నివారించుకోవచ్చన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులతోపాటు, నాణ్యమైన పంట చేతికందుతుందన్నారు.